# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 5. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 6. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 7. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 9. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 10. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 11. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 12. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 13. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 16. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 18. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 19. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 20. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 21. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 22. | ఔనా...! *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 23. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 24. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 25. | ఐసిసియు *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 26. | వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 27. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 28. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 29. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 30. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | మా కుటుంబం (హాస్యరచనా తోరణం) | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 32. | కోతి రాతలు (ఇకిలింపుల హాస్య కదంబం) | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 33. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 34. | అగ్నిమాల (పిల్లల బొమ్మల జానపద నవల) | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 35. | మృత్యులోయ (పిల్లల రంగుల బొమ్మల జానపద నవల) | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్ *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 37. | తెలుగు కవుల అపరాధాలు | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 38. | ఒకే ఒక్క మిథునం (1/4 డెమిసైజు)(10 కాపీలు) | శ్రీరమణ | . . . | రు. 600-00 | రు. 500-00 |
| 39. | కపాల దుర్గం (పిల్లల బొమ్మల జానపద నవల) | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | కథావాహిని - 2012 | 22 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 41. | కుజుడి కోసం (నాలుగో సహస్రాబ్ది నవల) | డా. చిత్తర్వు మధు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 42. | అగ్రహారం కథలు | వేదుల సుభద్ర | . . . | రు. 200-00 | రు. 180-00 |
| 43. | మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు | కవన శర్మ | . . . | రు. 70-00 | రు. 60-00 |
| 44. | హంతకత్రయం (నాలుగు నవలలు) | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 45. | రామకాండం (1/4 డెమి సైజు) | కవన శర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 46. | అజ్ఞాత శత్రువు (నాలుగు నవలలు) | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | తోడు (మూడు నవలలు) | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 48. | కథావాహిని - 2013 | 23 మంది రచయితలు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 49. | శత్రుదేవోభవ (నవల) | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.
DD to be drawn in favour of '**VAHINI BOOKS**' payable at 'HYDERABAD'

# కాపీలు లభ్యం!




ఈ అపురూప పుస్తకానికి ఊహించిన విధంగానే అనూహ్య స్పందన లభించింది. గత రెండేళ్ల కాలంలో కొన్ని వేల ప్రతులను 'మిథునం' అభిమానులు స్వంతం చేసుకుని అనేకానేకమంది మిత్రులకూ, బంధువులకూ పరిచయం చేశారు. ఖర్చులు పోనూ ఒక్కో కాపీకి రెండు రూపాయలకు పైగానే మిగిలింది – అదే పది వేలు అనుకున్నాము. అతి త్వరలో ఈ చిన్ని – పెద్ద పుస్తకం సరికొత్త హంగులతో – బహుశః ఇద్దరు సుప్రసిద్ధులు చదివిన శ్రవణానందభరిత ఆడియో సి.డి.తో కలిపి – వెలువరించడానికి సన్నాహాలు చేస్తున్నాము.

ఆ కారణంగా 'మిథునం' ప్రతుల అమ్మకాలకు రెండు మూడు నెలల విరామం అనివార్యమైంది!

*పూర్తి వివరాలు అతి త్వరలో....*

✪ ✪ ✪

ఆగస్టు సంచికలోని పై ప్రకటన చూసి చాలామంది 'మిథునం' అభిమానులు మేము ఊహించని విధంగా అసహనం ప్రకటించేరు. ధర పెంచయినా సరే 'ఒకేఒక్క మిథునం' కాపీలను అందుబాటులో ఉంచాల్సిందిగా కోరేరు. అదీ కాకుండా కొద్ది కాలంగా ఈ పుస్తకాల కోసం అడుగుతూ వచ్చిన వారికి విషయం చెప్పి మా అశక్తతను తెలియజేస్తూ వస్తున్నాము. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని 'సరికొత్త హంగుల'తో వెలువరించబోతున్న 'మిథునం' అందుబాటులోకి వచ్చేలోపల 'మిథునం' అభిమానులను నిరాశకు గురిచెయ్యకుండా ఉండేందుకుగాను 'రీప్రింట్' చెయ్యడం జరిగింది.

'మిథునం' మొదటిసారిగా పుస్తక రూపంలో వచ్చిన 2011 నాటికీ, ఈనాటికీ అనూహ్యంగా పెరిపోయిన ధరలు – ముఖ్యంగా కాగితం – దృష్ట్యా ఒక్కో ప్రతి వెలను, తక్కువలో తక్కువగా, రు.60/–గా నిర్ణయించాల్సి వచ్చింది. ధరలోని ఈ స్వల్ప పెరుగుదలను అభిమానులు సహృదంతో అంగీకరించి ఎప్పటిలా 'ఒకేఒక్క మిథునం' పుస్తకాలను ఆదరించగలరన్నది మా ప్రగాఢ విశ్వాసం!

---

పూర్తిగా బాపుగారి దస్తూరీలో – రచయిత, వసుంధర, జంపాల చౌదరి గారల ముందుమాటలతో – 1/4 డెమీ సైజులో 42 పేజీలతో అతితక్కువ ధరకు లభ్యం! 'ఒకేఒక్క మిథునం' పుస్తకం కావలసిన వారు కనీసపక్షం 10 కాపీలు కొనాలి – ఒకటి మీకూ, మిగిలిన తొమ్మిదీ మీ స్నేహితులకూ, బంధువులకూ బహూకరించడానికి! 10 కాపీలూ ` 500/–లకే లభ్యం! ఎమ్.ఓ/మల్టీసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ` 500/– పంపితే, ఖర్చులు భరించి రిజిష్టర్డు పోస్టులో పంపబడగలవు. V.P.P. పద్ధతి *లేదు!*

Multi-City Cheque/DD to be drawn in favour of **"VAHINI BOOKS"** payable at "Hyderabad" and sent to : Vahini Book s, 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

సంపుటి : 13
సంచిక : 6
సెప్టెంబరు : 2013

# రచన ఇంటింటిపత్రిక

250

పేజీలు : 100
వెల :
` 25/-

ముఖచిత్రం : శ్రీసిద్ధివినాయకుడు :: చిత్రకారుడు : బాపు

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్: 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేక రచన :: తండ్రికి తగ్గ తనయుడు
- డాక్టర్. చిలకమర్తి దుర్గాప్రసాదరావు 98

## కథలు

పట్టాల మీద పెళ్లి - ఎలక్ట్రాన్ 16
భ్రమరం - ఎ.జి. కృష్ణమూర్తి 22
ద్వైతం - వివిన మూర్తి 32
కథాపీఠం కథ ...
సాలెగూడు - గోవిందరాజు చక్రధర్ 40
ఆహ్లాదకర కథల పోటీలో... బహుమతి పొందిన కథ...
అలకానంద - పి.యస్.నారాయణ 52
కథాపీఠం కథ ...
కాదేదీ బిజినెస్ కనర్హం
- తాడికొండ కె. శివకుమార శర్మ 60
జీవితం అందంగా... ఆనందంగా...
- పెబ్బిలి హైమవతి 67
కథాపీఠం కథ ...
ఆంతరంగికులు - కవన శర్మ 74
ప్రేమరాహిత్యం - ప్రవీణ కొల్లి 80

## సీరియల్ రచనలు

బీనాదేవీయం - బీనాదేవి 11
సరిగంగ స్నానాలు - భాగవతుల రామారావు 80
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 91
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 96

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ - 250
నిర్వహణ : సుధామ 8
అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 21
సాహితీ వైద్యం
- వసుంధర 46

## అక్కడక్కడక్కడా

బాపు కార్టూన్లు

**వచ్చే సంచికలో కథకులు**
**ఎ.జి.కృష్ణమూర్తి : కాకాని చక్రపాణి : ఎన్. జగదీశ్వరి తదితరులు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

## సలహాదార్లు

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





## మార్కెటింగ్

పచిపాల మార్కెటింగ్
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై. వి. యస్. ఆర్. యస్. తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***



'ఆగస్టు సంక్షోభం' అన్న పడికట్టు మాటలు గత రెండు మూడు దశాబ్దాలుగా మనం తరచూ వింటూ వస్తున్నాం. గత రెండు సంచికల్లో స్థూలంగా స్పృశించిన ఓ కుటుంబ విధ్వంసకాండలో– మే 2వ తేదీన జరిగిన దొమ్మీలో– ఆ కుటుంబ పెద్ద మోకాళ్లకు తగిలిన దెబ్బల ఎఫెక్ట్ జీవితాంతం భరించాల్సిందేనట!

ఆగస్టు 10న ఆ చిచ్చుల చుప్పనాతి శూర్పణఖ పెద్దబ్బాయితో కలిసి వచ్చి మూడు గంటలకు పైగా వీరంగం చేసి ఆ కుటుంబంలోనూ 'ఆగస్టు సంక్షోభం' ఏర్పడడానికి కారణభూతురాలైంది. సందర్భం ఎలాంటిదైనా భర్త తండ్రిని ఏకవచన ప్రయోగం చేస్తూ నిందించడం : 'నీ కాళ్ల క్రింద నేల లేకుండా చేస్తాను ఏమనుకున్నావో నేనంటే...' ; 'నీ కొడుకు మొహం చూసీ... నిన్ను చూసీ చేసుకున్నానను కున్నావా... ఆస్తి కోసం కాకపోతే...' : 'నీకు బుద్ధీ జ్ఞానం లేదు...' – ఇవి మాత్రమే కొంత సంయమనంతో అక్షరీకరించడానికీ, చెప్పడానికీ వీలవుతోంది. మిగతా తిట్లూ, శాపనార్థాలూ సంస్కారవంతులెవరూ ఉచ్చరించడానికి కూడా అనువుగానివి–వాడుకలో అంటూ వుంటారే అలగా జనం మాట లని–అవీ అవి! తాటకి లాంటి తల్లి అండదండలలాంటివి మరి!





అక్కడితో ఆగకుండా టేబిల్ మీది టెలిఫోన్ వైరుని పిచ్చి బలంతో రెండు చేతులతో తెంచి – టెలిఫోన్‌తోనూ, రిసీవర్ తోనూ – టేబిల్ మీదున్న వాటర్ బాటిల్‌తోనూ, కాఫీ గ్లాసుల తోనూ, పెన్ స్టాండ్‌తోనూ కుటుంబ పెద్దను విచక్షణారహితంగా రంకెలు వేస్తూ కొట్టి కొట్టి... ఆవేశంతో పిచ్చికుక్కలా వగర్చింది.

విచిత్రమైన విషయం ఏమంటే ఆ పెద్దకొడుకు అలా తిట్ల దండకాలు వల్లిస్తూ వీరంగం చేస్తున్నావిడను వారించడంగానీ, పల్లెత్తు మాట అనడంగానీ చేయకపోవడం! చిన్నప్పటి నుంచీ అతి మంచివాడని తెచ్చుకున్న పేరును అలా సార్థకం చేసుకున్నాడతగాడు.

ఓ సుప్రసిద్ధ రచయిత్రి మనవరాలూ, విద్యావంతురాలూ, పన్నెండేళ్లకు పైగా పేరుపొందిన ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో మేనేజరుగా ఉద్యోగిస్తున్న వ్యక్తి మాటలకూ, చేతలకూ – కిమ్మనకుండా ఉన్న పెద్దకొడుకు నిర్లిప్త ప్రవర్తనకూ – వగచి తల దించుకోవాల్సిన దౌర్భాగ్యం కలిగింది ఆ కుటుంబ పెద్దకి!

ఎంతటి సహనశీలికైనా, ఎంత కావలసినవారైనా హద్దులు దాటినప్పుడు, సంయమనం పాటించడం అలవిమాలిన పనే అవుతుంది గదా! అందుకే అతి శాంతంగా ఒకటికి నాలుగుసార్లు 'గెటవుట్' అంటూ మరెప్పుడూ స్వార్జితమైన తన స్వంత ఇంటి గుమ్మం తొక్కవద్దని చెప్పవలసి వచ్చింది ఆ కుటుంబ పెద్దకి! ఈ సంఘటన జరిగిన వెంటనే వచ్చి సంఘటనా స్థలిని చూసిన మిత్రులూ, శ్రేయోభిలాషులూ, మిగత కుటుంబ సభ్యులూ ఆవాక్కయ్యారు. ఎవరైనా అంతకన్నా ఏం చేయగలరు? ఎవరి గోల వారు భరించి దిగమ్రింగాల్సిందే గదా!

ఈ 'ఆగస్టు సంక్షోభం'కి దారితీసిన అన్ని వివరాలనూ, విశేషాలనూ – విపులంగా, సవివరంగా – త్వరలో తెలియజేయగలనను కుంటున్నాను.

**250**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**




ఫిబ్రవరి సంచికలో ముళ్ళపూడివారి 'కానుక' చూస్తే చాలా సంతోషం వేసింది. వీలువెంబడి చాసోగారి 'వాయులీనం' ప్రచురించగలరు.

– ఎ.రామకళ్యాణ్ (తిరుచిరాపల్లి)

***"రచన మాసపత్రికలో వస్తున్న బీనాదేవీయం చాలా ఆసక్తికరంగా సాగుతోంది"***

– ఇలా అని రాస్తే అది 'బీనాదేవీయం'కి అస్సలు న్యాయం చేకూరినట్లు కాదు. మనం కూడా శ్రీమతి సుందరంగారితో అరవై డెబ్బై సంవత్సరాల ప్రయాణం చేస్తున్నామంటే కొంత ఫరవాలేదు.

ఈ మాసం వారు వాసిన అమలాపురం కబుర్లు చదువుతుంటే ఎన్నో జ్ఞాపకాలు మనసును తట్టాయి. అవిఅందరితో పంచుకుం దామని అనిపించింది.

క్రితం నెల బీనాదేవిగారు ప్రస్థావించిన... గుంటూర్లో వుమెన్సాలేజ్లో చదివిన వారి చెల్లెలు నాకు మంచి స్నేహితురాలు. నేను బి.యస్సీ, తను బి.ఏ.. అయినా స్నేహశీలి అయిన సత్యవతి కలుపుగోలుగా, సన్నిహితంగా మసిలేది. మా అన్నయ్య కొడుకుని కాన్వెంట్లో యు.కే.జీ. క్లాసు తొమ్మిదింటికయితే... వాడిని దింపుతూ నన్ను కూడా అప్పుడే దగ్గర్లో ఉన్న వుమన్సాలేజ్లో దింపేసే వారు. మా కాలేజ్పదింటికి. ఒక గంట ముందు వెళ్ళి ఏం చెయ్యాలా అని మొదట్లో సంకోచించినా... రెండు మైళ్లు నడవడం తప్పుతుందని అలాగే వెళ్లేదాన్ని. అప్పుడు గుంటూర్లో జిల్లా జడ్జీగారమ్మాయి పియదర్శిని, జిల్లా మునసబుగారమ్మాయి సత్యవతి నాలాగే కారు టైమింగ్సు సర్దుబాటులో ముందుగా వచ్చేసేవారు. ముగ్గురం ఒక గంటసేపు బోలెడు కబుర్లు చెప్పుకునేవాళ్లం.

ఆ కాలంలోనే నరసింగరావుగారు అమలాపురంలో మునసబుగా ఉండేవారు. మా స్వంత ఊరు అమలాపురం. సెలవులకు వెళ్లేవాళ్లం. అక్కడ మా ఇంకో అన్నయ్య కోర్టులో లాయరు. ఇలా అమలాపురం వెళ్తున్నాం అని చెప్తే, మా అక్కయ్య అక్కడే ఉందని సత్యవతి చెప్పింది... ఆ సంవత్సరం వేసంగి సెలవులకి వెళ్లినప్పుడు మోబర్లీపేటలో ఉన్న వాళ్లింటికి వెళ్లాం... నేను, నా వయసుదే అయిన మా అక్కయ్య కూతురు. సుందరం అక్కయ్య గారు ఎంతో ఆప్యాయతతో, "ఎప్పుడైనావస్తుండడమ్మా" అన్నారు.

అంతే... ఎప్పుడైనా అంటే రోజులో ఎప్పుడైనా అనుకుని, రోజూ సాయంత్రాలు వెళ్లేవాళ్లం. సెలవులు... పొద్దున్నించీ ఏం తోచక పిచ్చెక్కిపోయి కాలవొడ్డు మీంచి నడుచుకుంటూ వాళ్లింటికి వెళ్లి, కబుర్లు చెప్పి, పార్వతిని (అప్పుడు పదేళ్లుంటాయి) ఆడించి, అక్కయ్య పెట్టిన ఉప్మానో, అటుకులో తినేసి వచ్చేవాళ్లం.

మా అన్నయ్యకి అది ఇష్టం ఉండేది కాదు... మరేంలేదు... ఈయనేమో లాయరు... నరసింగరావుగారు మునసబు... మేం వెళ్లి అడ్డదిడ్డం వాగుడేదైనా చేస్తామేమో అని భయం.

అప్పట్లో ఎంత అమాయకంగా ఉండేవాళ్లం అంటే... 'ఇలాగా' అని మునసబుగారినే అడిగేశాం, అక్కయ్య ఎదురుగానే. ఆయన ఓ చిరునవ్వు నవ్వి, తన పడక్కుర్చీలో కూర్చున్నారు, సిగరెట్టు కాలుస్తూ.

అక్కడున్న కొద్ది రోజులు, క్రమం తప్పకుండా వెళ్లి సత్కాలక్షేపం (మాకు) చేశామనుకోండి.

**నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్ధన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!*

*ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. ఆగస్టు, 2013 'రచన'లో ప్రచురింపబడిన –* **'డిగ్నిటీ హోమ్స్' : ఎ.జి. కృష్ణమూర్తి : 'వోల్టేజి హోమ్' : వసుంధర** *- కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.*

– సంపాదకుడు

ఆ తరువాత సత్యవతికి ఏదో జబ్బు చేసింది. మంచం మీది నుంచి లేవట్లేదంటే వెళ్లి చూశాం కొంతమంది ఫ్రెండ్సుం. కొంత కాలం అయ్యాక, నర్సింగరావుగారు రైల్వేస్టేషన్లో కనిపించి, "సత్యవతి ఇంకలేదమ్మా" అని చెప్పారు. తను ఉండిఉంటే వారి కుటుంబంతో అనుబంధం పెరిగుండేదేమో అనిపిస్తుంటుంది నాకు.

ఆ తరువాత ఎప్పుడో మా గుంటూర్ ఆడిటర్ అన్నయ్య ఉమామహేశ్వరావుగారు (రావుగారు జిల్లా జడ్జిగా అక్కడునప్పుడు వారికి సన్నిహితులు) చెప్తే తెలిసింది వీరే బీనాదేవిగారంటే అని.

వారికి ఉత్తరం రాయాలని వారి కథలు చదివినప్పుడల్లా అనుకోవడం... సంసార సాగరంలో మునిగి మర్చిపోవడం... ఏళ్లు గడిచి పోయాయి. అప్పుడెప్పుడో రవీంద్రభారతిలో కాకతాళీయంగా నా పక్కన కూర్చున్నారు అక్కయ్య. ఆవిడకి నేను గుర్తులేను... అంటే... పదిహేను పదహారేళ్ల పిల్లని ఎప్పుడో కొన్ని రోజులు చూసి, మళ్లీ నలభై ఏళ్ల తరువాత చూస్తే ఎవరికైనా కష్టమే! అయినా, సంగతిచెప్తే ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు.

ఇదిగో...ఇప్పుడు ఫోన్ అండ్ అడ్రస్దొరికాయి కదా... హలో చెప్తాను.

అప్పటి రోజుల్లో... చెప్పచ్చో చెప్పకూడదోకానీ, కొందరనేవారు – "అంతా నరసింగరావుగారే రాస్తారు... ఆవిడదేంలేదని. మేబి ... ఆవిడ అచ్చుతప్పులు దిద్దుతారేమోఅని.." – ఇది జంట రచయితలకి తప్పని విమర్శేమో!

'బీనాదేవీయం' చదువుతే అందరి అనుమానాలు తీరిపోతాయి. ఆవిడ చెప్తున్నట్లుగా... కనిపించని లోకాల్లో నుంచి పలకరించగలరేమోకానీ... ఇప్పుడు ఆయన రాయలేరు కదా! అదే శైలి... అదే శిల్పం... అదే హాస్యం... సందేహంలేదు. బి.న.రావుగారు, వారి దేవి కలుస్తేనే బీనాదేవి.

ఇంతచక్కని కబుర్లు మాకు బీనాదేవిగారిచే చెప్పిస్తున్న 'రచన' పత్రిక సంపాదకులకు అభినందనలు.

– *మంథా భానుమతి (హైదరాబాదు)*

జూలై 'రచన' ఆసాంతం చదివాను. ఇంద్రగంటి శ్రీకాంతశర్మ గారి రచన *'శాంతి మంత్రం'* కథ (ఒకప్పటి) తెలుగు ఇల్లాళ్ల లాగా గడుసుగాను, (ఒకప్పటి) తెలుగు భాష లాగా సొగసుగాను ఉంది. చాలా కాలం తర్వాత ఒక మంచి ఆవకాయ లాంటి కథ తారస పడింది. అయితే ఈ సుబ్బులు ఎలాంటిది? తెలుగింట పెట్రేగిపోతున్న స్త్రీవాద ఉద్యమానికి చిట్టి చెల్లెలా? లేక అర్ధరాత్రి దాకా అల్గారిదములు అజమాయిషీ చేసే అమ్మళ్లకి అక్కా? కాదు కాదు – మునిమాణిక్యం వారి కాంతానికి తోడి కోడలేమో? అయే ఉండాలి – కాబట్టే ఆ మాట విరుపులూ, ఆ ఈసడింపులూనూ ("ఇంకా వినయం ఒక్కటి తక్కువైంది!").

శర్మగారి భాషా చమత్కారాన్ని గూర్చి కొత్తగా చెప్పేదేముంది? కర్మధారయ–షష్ఠీ తత్పురుషల వివేచన – "టీ ఆశించే వేళ", "దాణా కొద్దీ గు(ర్రం" – ఇత్యాది తార్కాణాలు చాలు.

అట్లానే ఎ.జి. కృష్ణమూర్తిగారి *'ప్రగతి'* కథ కూడా చదువరుల్లో అశావహ దృక్పథాన్ని రేకెత్తించి, మనసుని ఉద్దీపనంచేసే విజయగాథ! ఏటికి ఎదురీదే పట్టుదల, ఆత్మశక్తి లాంటివి ఈనాటి భారతదేశంలో అందరూ తలపోయవలసిన సుగుణాలు.

ఈ రెండు కథలూ ప్రచురించిన మీకు అభినందనలు!

– *విన్నకోట ఫణీంద్ర (హైదరాబాదు)*

శ్రీ కృష్ణమూర్తిగారికి

'రచన' జూలై మాసంలో వచ్చిన *'ప్రగతి'* ముగింపు చాల గొప్పగా వున్నది. మీ కథానిక చదివిన తరువాత పాత తెలుగు సినిమా 'మా నాన్నకు పెళ్లి' (కృష్ణంరాజు, శ్రీకాంత్ 1997) గుర్తుకు వచ్చింది.

*'ముద్ర'* గురించి విన్నాము కాని దానికి తెలుగువాళ్ళు ఫౌండర్, ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అని యిప్పుడే తెలుసుకున్నాను మరియు వినుకొండ వారని సంతోషించాను. హైదరాబాద్ వచ్చి 33 ఏండ్లు అయినా దుర్గితో సంబంధాలు వున్నాయి.

యింకా మీ నుండి మంచి రచనలు రావాలని ఆశిస్తూ...

భవదీయుడు,

*కపలవాయి నాగయ్య (హైదరాబాద్)*

*(దుర్గి గ్రామం : పల్నాడు తాలూకా)*

'చంద్ర'గారి కార్టూన్లు అద్భుతంగా వింటున్నాయి. వాటికి వంక పెట్టడానికేం లేదు. కానీ – ఇంతకు ముందులాగా ఇతర కార్టూనిస్టుల కార్టూనులు కనపడకపోవడం ఈ అనుమానం – కార్టూనులు లేకనా? ఇంకెవరి కార్టూనులూ వద్దనుకున్నారా?

– *టి.యస్. కళాధర్ (గుంతకల్లు)*

'చంద్ర'గారు చాలా కాలం తర్వాత 'సమకాలీన పరిస్థితుల'పై వ్యంగ్య బాణాలు సంధించడంతో అవి ప్రాధాన్యతను పొందడం జరిగింది. ఇదివరలో *'బాలి', 'భగవాన్', 'రాగతి పండరి', 'గోపాలకృష్ణ', 'రుక్మిణి', 'విజయ్', 'ఏవియం', 'కశ్యప్', 'శేఖర్', 'చందు', 'యం.యం.మురళి', 'తులసీరాం'* మొదలైన వారి కార్టూన్లు ఒకే సంచికలో చాలా ఎక్కువగా వచ్చిన సందర్భాలు కొల్లలు. ఈ మధ్య కాలంలో మిగతా వారి వద్ద నుండి 'సమకాలీన పరిస్థితుల'పై స్పందన లేకపోవడం మరొక కారణం.

అదీ సంగతి!

– సం॥

> నవరసాల్లో శృంగారం ఒకటి.
> నవరసాల్నీ మించిన సరసాన్ని శృంగారానికే పరిమితం చెయ్యడం తగదు.
> – వసుంధర

**"ఇం**కా ఎన్నాళ్ళీ ఫ్లర్టింగ్"

"అంటే?"

"మీ వయస్సెంత?"

"ఏ వయస్సు?"

"ఏ వయస్సేమిటి? మీ ఏజెంత అని అడుగుతున్నాను"

"నా ఉద్దేశ్యంలో శారీరక వయస్సు మానసిక వయస్సు అని రెండు వయస్సులుంటాయి. నీవు దేన్ని గురించి మాట్లాడుతున్నావు?"

"మహాప్రభో... మీకు, మీ పెద్దలకూ ఓ నమస్కారం..." అని గబుక్కున అటు తిరిగి పడుకుంది అనంత.

ప్రదీప్ కూడా ఆమె వైపు మళ్ళి ప్రేమగా చేయి వేశాడు.

విదిలించింది.

ఇంక లాభం లేదనుకొని "నా వయస్సు స్వీట్ సిక్టీ" అన్నాడు ప్రదీప్.

"మరి మీ రెండో వయస్సో..." అంది.

"అది గత ముప్ఫై ఐదేళ్ళుగా పాతికలోనే ఫిక్సయి పోయింది" అన్నాడు చిరునవ్వుతో.

"ఈ జన్మలో ఆ రెండూ అలాగే ఉండిపోతాయా, లేక ఎప్పుడన్నా మర్జి అవుతయా?"

"నాకేం తెల్సు?"

"మరెవరికి తెలుస్తుంది?"

"అసలెందుకీ డిబేట్?"

"ఎందుకంటే మీరు అరవై ఏళ్ళ వ్యక్తిలా కాకుండా, ఓ టీనేజర్‌లాగా బిహేవ్ చేస్తున్నారు... అందుకని..."

"డోంట్ బి సిల్లీ"

"సిల్లీ ఏమిటి? ఏ మూవీకి వెళ్ళినా, ఏ మల్టీ ప్లెక్స్‌కి వెళ్ళినా అందమైన ఆడది కనబడితే, అలా ఆబగా చూస్తారు..."

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*





(మిగతా భాగం పత్రిక ... వండి)

# ఎ.జి.కృష్ణమూర్తి

# కాదేదీ బిజినెస్‌కనర్హం

కథాపీఠం

ఏడుకొండల వాడు వడ్డికాసుల వాడు. మనుషుల్లో ఆయనకి భక్తులే కాదు, అనుచరులూ ఉన్నారు.

– వసుంధర

**నే**ను బిజినెస్‌మేన్ని కావాలన్న మా ఆవిడ కోరిక నేను రిటరయిన తరువాత మాత్రమయితేనేం, తీరబోతోంది.

అప్పటిదాకా పండుగలకి మాత్రం – ముఖ్యంగా జనవరి ఒకటో తారీకున – గుళ్లో అడుగుపెట్టే ఆవిడ భక్తి ఇంట్లో ఎప్పటి నించోవున్న దేవుడి విగ్రహాలకీ, ఫొటోలకీ రోజూ పూజలు చేసే దాకా ఎదిగిపోయింది.

"పిల్లలు ఎదుగుతున్నప్పుడు వాళ్ల పనులతోనే సరిపోయేది రోజంతా. ఇప్పుడు తీరిక దొరికింది, అంతే!" అని నేను ఏమీ అనకుండానే సమర్థించుకునేదాకా వచ్చింది.

పిల్లల్లో ఆఖరివాడు కాలేజీ చదువుకని బయటికి వెళ్లిన పదేళ్ల తరువాత ప్రత్యేకంగా ఇప్పుడు తీరికదొరకడం నాకేగాక మీక్కూడా ఆశ్చర్యం కలిగించక మానదు. ఆవిడ ఉద్యోగం చెయ్యడం కోసం బయట అడుగుపెట్టినదెప్పుడూలేదని నేను సవినయంగా మనవి చేసుకుంటాను.

మా పెళ్లయినదగ్గర్నుంచీ ఆమె చిరాకుపడ్డ మా నాన్న దైవభక్తి ఆయన పోయిన పది సంవత్సరాల తరువాతనయితేనేం ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుని ఆయన ఫొటో మా ఇంట్లో గోడమీద కెక్కడానికి సహాయపడ్డది.

"దేనికయినా సమయం రావాలి!" అన్నాడు విఠల్జీ.

విఠల్జీ మీద ఆవిడకి విపరీతమయిన నమ్మకం. పిల్లాడి ముఖంలో వర్చస్సుంది (నాకన్నా వయసులో పదేళ్లు చిన్నవాళ్లు కుర్రాళ్లుగానూ, ఇరవయ్యేళ్లు తక్కువయితే చిన్నపిల్లలుగానూ, నా వయసులో సగం ఉంటే పసిపిల్లలుగానూ నాకు అనిపిస్తారు). అయితేనేం, విఠల్జీ నా చేతిలో అయిదు వేల డాలర్లు పెడుతున్నప్పుడు ఆవిడ మొహమ్మీద అంతకన్న వెలుగొచ్చిందని నేను ప్రమాణంచేసి చెప్పగలను. అమెరికాలో పాదపూజలకి ఆహ్వానాన్నందుకుని విఠల్జీ ఒక గృహస్థు ఇంట్లో అడుగు పెట్టాలంటే కనీసం అయిదు వేల డాలర్లు ఆ గృహస్థు ఆయనకి సమర్పించుకోవాలి. అలాంటిది, విఠల్జీ ఆ మొత్తాన్ని నాకు ఇవ్వడమా! ఆయన నాకు పాదాభివందనం చెయ్యడం మాత్రం గుర్తులేదు శాంతికి – అదే, మా ఆవిడకి. అయినా, విఠల్జీ నాకు పాదాభివందనంచేస్తే నాకు ఆయుక్షీణమనిచెప్పి ఆయన చేసివుండడని వాదిస్తుందికూడా!

సత్యంగారింట్లో విఠల్జీకి జరిపే పాదపూజకి ఆహ్వానం వస్తే వెళ్లాము శాంతీ, నేనూ. మేం వెళ్లేసరికి సత్యంగారిల్లు భక్తసమూహంతో కిటకిట్లాడిపోతోంది. వాళ్లు నేలమీద కూర్చుని లలితా సహస్రనామాలు చదువుతున్నారు. నాకు అవి నోటికి ఎలానూ వచ్చు గనుక నేనూ గొంతు కలిపాను. ఎంతోకాలంగా అలవాటయిన నామాలతో నోరు తన పని తాను చేస్తుంటే, కళ్లు చుట్టూ పరిశీలించాయి. భక్తులకు సౌకర్యంగా ఉంటుందని లివింగ్రూంలో ఒక మూలగా జరిపిన సోఫా మీద కూర్చుని వున్నారు విఠల్జీ. నెరుస్తున్న పొడుగైన శిరోజాలు, బాగా పెరిగి, నెరుస్తున్న గడ్డమూ, కాషాయ వస్త్రాలూ, మెళ్లో రుదాక్షమాలా – అంతా స్టాండర్డ్ స్వామీజీ గెటప్. అయితే, ఈయన మోడర్న్ స్వామీజీ అనడానికి ఆధారం చేతిలోవున్న సెల్ఫోన్. అది ఊరికేనే కూర్చోలేదు, ఆయన మాటలని ఎక్కడికో చేరవేస్తోంది. ఆయన రెండో చెయ్యి గడ్డాన్ని నిమురుతోంది. పాదాలు పూజలు అందుకుంటున్నయ్. కళ్లు చుట్టూ ఉన్న భక్తసమూహాన్ని పరికిస్తున్నయ్. తెలిసిన మొహం కనిపించినప్పుడల్లా, గడ్డాన్ని నిమిరే చెయ్యి గాల్లోకిలేచి వాళ్లని గుర్తుపట్టానని చెబుతోంది. పాదపూజ చేస్తే అంగావధానం ఫ్రీ అన్నట్లుగా వుంది ఆయన్ని చూసేవాళ్లకి.

పూజలు అయిన తరువాత పాటలు వచ్చిన వాళ్లని పాడమన్నారు. ఓ ఇద్దరు ముగ్గురు పాడిన తరువాత 'పాహిమాం శ్రీ రాజరాజేశ్వరి' అన్న కీర్తనని పాడాను.

"స్వామీజీ మీవైపే చూస్తూండి పోయారు మీరు పాడుతున్నప్పుడు" అన్నది శాంతి పాట పూర్తయిన తరువాత నా చెవిలో.

భక్తసమూహంతో కలిసి ప్రసాద భోజనం చేసిన తరువాత "వెళ్లొస్తాం" అని సత్యంగారితో చెప్పి బయలుదేరబోతుంటే, "మీరాగదిలో కెళ్లి రెండు నిముషాలు వెయిట్ చెయ్యండి. మీ అదృష్టం. ఇంతమందిలో స్వామివారు మీతో మాట్లాడాలంటున్నారు" అన్నారు సత్యంగారు.

నేనూ, శాంతీ పక్క గదిలోకెళ్లి ఎందుకో అర్థంకాక మొహాలు చూసుకుంటూ అరగంటకిపైగా నిరీక్షించవలసివచ్చింది. చివరకి, ఆయన గదిలోకి అడుగుపెడుతుంటే లేచి నిల్చున్నాం.

"ఆలస్యమయింది, క్షమించాలి!" అంటున్న ఆయన గొంతు నాకు పరిచయమయినదిగానే అనిపించింది.

ఆయన గది తలుపు వేస్తుంటే కలిగిన ఆశ్చర్యం కాస్తా ఆయన నా కాళ్ల మీద పడేసరికి షాగ్గా మారిపోయింది.

"మీరు పెట్టిన భిక్ష ఈ జీవితం" అన్నాడాయన. లేచి నిల్చొని, నా చేతిలో డబ్బులు పెడుతూ, "గురుదక్షిణ" అని కూడా కలిపాడు.

పరీక్షగా అతని మొహంలోకి చూసి, "కృష్ణమూర్తీ!" అన్నాను సంభ్రమంగా.

"మీ దయవల్ల మా కుటుంబం ఒక కొలిక్కి వచ్చింది. మా అబ్బాయి ఇప్పుడు నా మేనేజర్. మా ఆవిడ ఇప్పుడు నాతోనే ఉంటోంది. అసలు నేను మీ దగ్గరకు వచ్చి ఇచ్చుకోవాలి ఈ గురుదక్షిణ. కానీ నా షెడ్యూల్ చాలా టైట్గా, బిజీగా వుంది. నెల రోజుల అమెరికా పర్యటన తరువాత సింగపూర్, ఆ తరువాత మలేషియా వెళ్లాలి. మీరిక్కడికి రావడం నా అదృష్టం. నన్ను కార్లల్లో తిప్పుతున్న వాళ్లని మీ ఇంటికి తీసుకెళ్లమంటే ఎందుకని అడుగుతారని ఆ ధైర్యం చెయ్యలేదు" అన్నాడు కృష్ణమూర్తి.

"అయిదు వేలు" అన్నది శాంతి కార్లో ఎక్కగానే డబ్బులెక్క పెట్టి. అంత డబ్బు నాకు అనాయాసంగా ఇచ్చాడంటే అతను ఎంత సంపాదిస్తున్నాడో ఊహించగలను.

"దేనికన్నా దైవానుగహం ఉండాలి" అన్నది శాంతి.

కృష్ణమూర్తి – అదే, విఠల్జీ – మాత్రం, "రావుగారి అనుగ్ర హం" అనడం నాకు బాగా గుర్తు.

"లేకపోతే, అమెరికాలో వుండి తిరిగి ఇండియా వెళ్లినవాడు సన్నాసి అవుతాడని ఎవరయినా అనుకుంటారా?" అని జోడించింది.

"సన్నాసి కాదు, సన్యాసి" – లాభంలేదని తెలిసినా కరెక్టు చేశాను.

కృష్ణమూర్తి భార్య మాత్రం అతణ్ణి సన్నాసనే అన్నది. పిల్లలు కూడా తల్లికి వంత పాడారు. ఐటీ అంటూ అందరూ అమెరికా వచ్చి రెండు చేతులా సంపాదిస్తుంటే అతను మాత్రం బెంచీ మీద ఎక్కుతూ, దిగుతూ, ఎక్కినప్పుడు జీతం లేక, దిగినప్పుడు ఇండియా మేనేజర్లు ఆ ఇచ్చేదేదో సరిగా ఇవ్వకపోవడంవల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాడు. తెలిసినవాళ్ల పిల్లలకి బేబీ సిటింగ్ చేస్తూ అతని భార్య కొద్దిగా సంపాదిస్తుండేది. హైదరాబాద్లో ఉన్న మంచి ఉద్యోగాన్ని వదిలేసి ఇక్కడికి వచ్చిన తరువాత, తిరిగి వెడదామనే అతని ప్రతిపాదనని అతని భార్యా, పిల్లలూ తోసిపుచ్చారు. మొదట అతనూ, ఆ తరువాత అతని విశేషాలూ నాకు తెలియడానికి కారణం నా కొచ్చిన మంత్రాలు.

అంటే, నేనేదో మంత్రాలతో అతని వివరాలని కనుక్కున్నానని కాదు. ఒక రోజున గుళ్లో అభిషేకం జరుగుతున్నప్పుడు నేను కూడా గొంతు కలిపి చదవడం, ఆ తరువాత నేను శాంతితో తెలుగులో మాట్లాడ్డం విని, నా దగ్గరకొచ్చి, "నాకు ఆ మంత్రాలు నేర్పుతారా?" అనడిగాడు.

అవి మా నాన్న నాకు పెట్టిన భిక్ష. కొడుకు పైకి రావాలి అన్న కోరిక ఆయనకి ఉన్నా, అది వేదాలు నేర్చుకోవడంతో మాత్రమే జరిగేదికాదని ఆయనకి తెలిసినా వాటిని నాకు చిన్నప్పుడే మొదలుపెట్టి నేర్పించారు. హైస్కూల్లో చదువుతున్న ప్పుడు మా తెలుగు ఉపాధ్యాయుని ప్రోద్బలంతో ప్రతీ ఏడాదీ రామనామక్షేత్రంలో శ్రీరామనవమినాడు జరిగే పోటీలలో పాల్గొనడానికి భగవద్గీతలోని దాదాపు పద్దెనిమిది అధ్యాయాలనీ, వాల్మీకి రామాయణంలోని కొన్ని సర్గలనీ కంఠస్థం చేశాను. ఆ పోటీలల్లో మొదటి బహుమతుల నందుకున్నాను కూడా!

కృష్ణమూర్తి పరిచయంతో అతని జిజ్ఞాసతో అవన్నీ బయటికి వచ్చాయి. పిల్లలు హైస్కూలు చదువుల కొచ్చేసరికి వాళ్లు నా మానాన్న నన్ను వదిలెయ్యడంతో పాత పుస్తకాలని దుమ్ముదులిపీ, కొత్త పుస్తకాలని అధ్యయనంచేసీ చాలా విషయాలని తెలుసుకు న్నాను, వాటి నతనితో చర్చించాను.

అలా అయిదారేళ్లు గడిచిన తరువాత గ్రీన్ కార్డ్ వచ్చినందుకు అతని కుటుంబం సంతోషించింది. పిల్లలు అతన్నెదిరించీ, చదువు లని అశ్రద్ధ చేస్తూ మెక్డోనాల్డ్స్లో ఉద్యోగాలు పెట్టారు – అలా సంపాదించే డబ్బులని వాళ్లకి కావలసివచ్చినట్లు ఖర్చుపెట్టుకో వచ్చని.

రోజుకోసారి మా ఇంటికొచ్చే కృష్ణమూర్తి వారం రోజులపాటు రాకపోవడంతో, అతని ఆరోగ్యం బాగాలేదేమోనని అనుమానించి వాళ్లింటికి ఫోన్చేశాను. ఎక్కడికయినా వెళ్లేటట్లయితే నాకు తప్ప కుండా చెప్పేవాడు. వాళ్లబ్బాయిగామోసు ఫోన్తీశాడు.

"హి ఈజ్ నాట్ హియర్" అన్నాడు.

ఆపైన కొన్నాళ్లకి, వేరేవాళ్ల ద్వారా తెలిసింది – అతను మాత్రం ఇండియా వెళ్లిపోయాడని. తరువాత అతణ్ణి చూడడం ఇదే!

"అతనికి దైవానుగ్రహం ఉన్నది" అన్నది శాంతి.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

తాడికొండ
కె. శివకుమార శర్మ

# ఆంతరంగికులు

కథాపీఠం

*బంధుమిత్రులు మనవాళ్లే!*
*వాళ్లకి మనసులుంటాయి!*
*అవి మనవి కాదు!*

*– వసుంధర*

రామారావు, కన్యాదాన కార్యక్రమం పూర్తయ్యాక బయట పడి, ముహూర్తం సమయానికి వచ్చి ఆశీర్వదించిన బంధువులని, మిత్రులని పలకరించి వారికి కృతజ్ఞతలు చెప్తూ అభినందనలు స్వీకరిస్తూ, కల్యాణమంటపం గుమ్మం దగ్గర నిలబడి పన్నీరు జల్లుతూ గంధం, పువ్వులు అందిస్తున్న తన రెండో కూతురు, ఆమె స్నేహితురాళ్లు ఉన్న బల్ల దగ్గరకి వచ్చాడు.

"నాన్నగారూ! మూర్తి అంకుల్ టెలిగ్రామ్ ఇచ్చారు" అంటూ ఓ శుభాకాంక్షల టెలిగ్రామ్ ఇచ్చింది.

మూర్తి టెలిగ్రామ్ ఇచ్చాడా! ఊళ్లోనే ఉన్నాడే! ముహూర్త సమయానికి రాలేదని తను గుర్తించి, దానికే ఆశ్చర్యపోతుంటే ఇది ఆశ్చర్యాన్ని మరింత పెంచింది. అతనికిగాని అతని భార్యకు గాని ఏమీ కాలేదు కదా! – అని అనుకుంటుంటే బ్రహ్మగారు పిలుస్తున్నారన్న పిలుపు వచ్చింది. మూర్తి గురించిన ఆలోచనలు పక్కన పెట్టి పెళ్లి పనుల్లో నిమగ్నుడయ్యాడు.

పెళ్లయి బంధువులందరు వెళ్ళిపోయాక పెద్ద కూతురు రాధ మూడు నిద్రల్లకి, గృహప్రవేశానికి రామారావు భార్య లక్ష్మితో అత్తారింటికి వెళ్లాక రామారావుకి మూర్తి పంపిన టెలిగ్రామ్ గుర్తుకువచ్చి ఫోన్ చేసాడు.

"ఎల్లా ఉన్నావ్ మూర్తీ?" అని కుశలం అడిగాడు రామారావు.

"శుభ్రంగా ఉన్నాను. పెళ్లి బాగా జరిగిందా?" – మూర్తి అడిగాడు.

అందులో ఉత్సుకత లేదు. మర్యాద కూడా ధ్వనించలేదు. మాటవరసకడిగినట్టు వినిపించింది.

"నువ్వు పెళ్లికి రాలేదు కదా! ఎవరికైనా వంట్లో బాగా లేదేమోనని భయపడ్డాను"

"అందరం బాగానే ఉన్నాం – కుదరలేదు. టెలిగ్రామ్ పంపాను. అందింది కదా!" అన్నాడు మూర్తి.

"మీ కుటుంబం మాకు చాలా దగ్గర కదా! పెళ్లికి తప్పక రావలసినవారు. రాకుండా టెలిగ్రామ్ పంపితే ఏదో పెద్ద ఇబ్బంది వచ్చి ఉంటుందని కంగారు పడ్డాను" అన్నాడు రామారావు.

మూర్తి ఫోన్ తాలూకు స్పీకర్ ఆన్‌లో ఉందన్న దానికి నిదర్శనంగా మూర్తి భార్య జవాబు చెప్పింది.

"అంత దగ్గరవాళ్లమనా మీరు మాకు శుభలేఖ మెయిల్ బాక్స్‌లో పడేసి వెళ్లిపోయారు?"

రామారావు ఆ దాడికి సిద్ధంగా లేడు. తాము శుభలేఖ ఇవ్వటానికి వెళ్లినప్పుడు వాళ్లు ఇంట్లో లేరు. అందుకని దాన్ని వాళ్ల మెయిల్ బాక్స్‌లో పడవేసి ఆ తరువాత ఫోనులో రమ్మని అతనూ లక్ష్మీ కూడా మూర్తి దంపతులిద్దర్నీ పేరు పేర్న పిలిచారు.

మూర్తి, తను ఎంత సన్నిహితులు! వాళ్ల అమ్మాయికి తను ఎన్నో సంబంధాలు చెప్పాడు. అందులో ఒకరిని తనింట్లో దింపుకున్నాడు కూడాను. అయితే అందులో ఒకటీ కుదరలేదు. అందుచేత తను సాయం చేయనట్టా?

మూర్తి కొడుకు శ్రీనాథ్ పెళ్లి విషయంలో కూడా తను పూనుకొన్నాడు. శ్రీనాథ్ ప్రేమించిన అమ్మాయి తల్లిదండ్రులు ఆ పెళ్లికి ఒప్పుకోలేదు. వాళ్లు తనకి తెలిసిన వారే అవటం వలన తను శ్రీనాథ్ తన కొడుకే అయినట్టు వెళ్లి వారిని బతిమాలి ఒప్పించాడు. ఆ పెళ్లికి, వీలుచేసుకుని ఆడపెళ్లి వారి ఊరు వెళ్లి ఆశీర్వదించివచ్చాడు.

ఈ మూర్తిని తన కూతురు రాధ పెళ్లి విషయంలో ఏవైనా సంబంధాలు అతని ఎరికలో ఉంటే చెప్పమని అడిగినప్పుడు, "నీ సర్కిల్ చాలా పెద్దది. నీకు తెలియని సంబంధాలు నాకెక్కడ తెలుస్తాయి" అంటూ అశక్తత ప్రదర్శించినప్పుడు కూడా తను తప్పు పట్టించుకోలేదు.

ఈ మూర్తే పెళ్లినాడు కాక ఆ మర్నాడు వచ్చి రామారావు అత్తవారింట్లో రెండు రోజులున్నాడు. అదే మూర్తి తన పెళ్లికి రామారావుకి శుభలేఖ వెయ్యలేదు.

"పెళ్లి సడెన్‌గా కుదిరింది" అని సంజాయిషీ ఇచ్చాడు.

అప్పుడూ తను నిజం కామోసు అనుకున్నాడే కాని తప్పు పట్టలేదు. ఆ మూర్తేనా తననీనాడు తప్పు పట్టిన మూర్తి! తనకే ఎందుకిలాంటి అనుభవాలు ఎదురవుతున్నాయి!

పెళ్లి గురించిన ఆలోచనలు మసలుతుంటే జ్ఞాపకాల మడ్డిలో మరుగున పడ్డ సుబ్బారాయుడు తెర్లి పైకి తేలాడు.

తను, సుబ్బారాయుడు ఒకే ఆఫీసులో – ఒకే బ్రాంచిలో

ఉండేవారు తన పెళ్లినాటికి. తన పెళ్లి 'శుభలేఖ' సుబ్బారాయుడికిచ్చినప్పుడు ఏమాత్రం సంస్కారం చూపించకుండా, "మీరు పెళ్లి చేసుకొంటున్నది లక్ష్మినా! ఇది చిన్నప్పుడు మా పక్కింట్లో ఉండేది" అన్నాడు సుబ్బారాయుడు శుభలేఖ చదివి.

లక్ష్మి బహుశహ సుబ్బారాయుడికి దగ్గర స్నేహితురాలేమో!

"మీది భీమవరమా?" అని అడిగాడు రామారావు.

"కాదు, భీమవరంలో మా నాన్నగారు ఉద్యోగరీత్యా కొన్నాళ్లున్నారు. అప్పుడిది మా పక్కింట్లో ఉండేది. దానికి అప్పుడు పదేళ్లనుకుంటా! నాకంటే చిన్నది. మా చెల్లెలు ఫ్రెండ్" అన్నాడు సుబ్బారాయుడు.

లక్ష్మి కాపురానికి వచ్చాక, సుబ్బారాయుడిని ప్రత్యేకంగా ఇంటికి భోజనానికి పిలిచి, "నీ ఫ్రెండ్ అన్న. భీమవరంలో మీ పక్కన ఉండేవారుట" అని మళ్లీ వాళ్ల పరిచయం పునరుద్ధరించాడు. లక్ష్మి ఆ తరువాత 'మా సుబ్బారాయుడు అన్నయ్య' అనేది అతని ప్రసక్తి వచ్చినప్పుడల్లా!

మరుసటేడు సుబ్బారాయుడికి పెళ్లయింది. అతని కాపురానికి వసతైన ఇంటిని, కుదురైన పనిమనిషిని కుదిర్చిపెట్టారు. ఏవి ఎక్కడ దొరుకుతాయో చూపించారు లక్ష్మీ, రామారావులు.

అతను పిలవకపోయినా లక్ష్మి, రామారావులు ఒకరోజు అతనింటికి వెళ్లారు. అతను, భార్య ఇంట్లో లేరు. అతను, భార్య కొద్దిమంది స్నేహితులతో బయటికి వెళ్లారని చెప్పారు.

ఆ తరువాత ఆ కొద్దిమందిలో ఒకరు లక్ష్మిని అడిగారు – "మీ అన్నయ్య మా అందరిని పార్టీకి పిలిచి మిమ్మల్ని పిలవలేదేమిటి?" అంటూ. లక్ష్మి ఆశ్చర్యపోయింది.

రెండు దినాలు పోయాక సుబ్బారాయుడు, భార్యా వచ్చి ఒక అరకేజి లడ్డూల అట్టపెట్టె ఇస్తూ, "మా పెళ్లి స్వీట్స్" అన్నారు.

లక్ష్మి ముభావంగా, "థాంక్స్" అంది. వాళ్లని భోజనానికి ఉండిపొమ్మని అనలేదు.

క్రమేపి సుబ్బారాయుడూ, భార్యా రావటాలు తగ్గించుకొన్నారు. రామారావు, లక్ష్మీ కూడా వాళ్లని రమారమి మర్చిపోయారు.

కాలం, ఒక సంవత్సరం గడిచిపోయింది.

ఆ సమయంలో ఒకరోజు సుబ్బారాయుడు, "రామారావుగారు బావున్నారా? ఏం లక్ష్మీ బావున్నావా?" అంటూ వచ్చాడు.

ఒక్కడే వచ్చాడు.

ఇంటికి వచ్చినవాడిని రామారావు మామూలుగానే పలకరించాడు.

కొద్దిసేపు సంభాషణ నడిచాక, "స్కూటర్ కొనుక్కోవాలనుకుంటున్నాను. వెస్పాకి బుక్ చేసాను. ఎలాట్ అయింది. బాంక్ లోన్‌కి అప్లై చేసాను. షూరిటీ సంతకం కావాలన్నారు బాంక్ వాళ్లు. మీరు వస్తే బాంక్‌కి తీసుకువెళ్తాను" అంటూ సుబ్బారాయుడు వచ్చిన పని తెలియచేసాడు.

"మా ఆయన నీకు కేవలం కొలీగ్ మాత్రమే. నేనేదో కాస్త పరిచయస్తురాలిని. నీకు మేము పార్టీలకి పిలిచే అంత దగ్గర స్నేహితులం కాము. నీకు షూరిటీ నిలబడే అంత స్నేహం మన మధ్య లేదు" అంది లక్ష్మి నిర్మొహమాటంగా.

ఆమె కోపాన్ని వెళ్లగక్కేందుకు సరైన సమయాన్ని ఎంచుకుంది.

'తను అందిగాని నేను అంతలా అనలేను' అనుకున్నాడు రామారావు.

ఆ తరువాత ఆ రెండు కుటుంబాల రాకలు తగ్గిపోయాయి. ఆ పైన మరో ఉద్యోగానికి మరో ఊరు వెళ్లిపోయాడు సుబ్బారాయుడు.

రామారావు తన ఆలోచనలలో మునిగిపోయి ఉండగా ప్రసాద్ వచ్చాడు.

ప్రసాద్, రామారావులు ఒకే పేటలో పాతిక సంవత్సరాలుగా ఉంటున్నారు. మూర్తి ద్వారా పరిచయం అయ్యాడు కొత్తలో.

ప్రసాద్ తనతో పాటు తన కొడుకుని తీసుకువచ్చాడు.

"రండి" అంటూ రామారావు ముక్తసరిగా ఆహ్వానించాడు. రామారావు ప్రసాద్ ప్రవర్తనతో నొచ్చుకుని ఉన్నాడు.

కాసేపు మౌనంగా గడించింది.

మౌనం ఇబ్బందిగా తయారైంది.

"అంకుల్ మీకు రాజుగారు బాగా పరిచయం కదా! ఆయన ఫ్యాక్టరీలో ఉద్యోగాలకి ప్రకటన ఇచ్చారు. నేను అప్లై చేసాను. నాకు అవసరమైన క్వాలిఫికేషన్స్ ఉన్నాయి. కాని ఈ రోజుల్లో క్వాలిఫికేషన్లు చాలామంది కుంటున్నాయి. ఉద్యోగాలు, అందు చేత పరిచయస్తులకి మాత్రమే దక్కుతున్నాయి. నన్ను మీరు రాజుగారికి పరిచయం చేస్తారేమోనని అడగటానికి వచ్చాను" అన్నాడు ప్రసాద్ కొడుకు.

వీడు చిన్నప్పటి నుంచి తన ఇంట్లో, తన పిల్లలతో ఆడుతూ పెరిగాడు. వీడి తండ్రి ప్రవర్తన వలన తను ప్రస్తుతం ఆ కుటుం

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

పవనశర్మ

## చీనాదేశీయం

పేజీలు : 196

వెల : రు.180/-

## పుస్తక రూపంలో

## సెప్టెంబరు, 5 విడుదల


### చందాదారులు కండి!

### కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**స్వదేశీ చందా వివరాలు :**

24 సంచికలకు :: ` 510 మాత్రమే!
(` 90 ఆదా!)

36 సంచికలకు :: ` 765 మాత్రమే!
(` 135 ఆదా!)

48 సంచికలకు :: ` 1020 మాత్రమే!
(` 180 ఆదా!)

60 సంచికలకు :: ` 1275 మాత్రమే!
(` 225 ఆదా!)

100 సంచికలకు :: ` 2100 మాత్రమే!
(` 400 ఆదా!)

జీవిత చందా : ` 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు :**

**సర్‌ఫేస్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

### చందా కూపను

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :..........................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :

.........................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

ఫోన్ నెం. : పిన్ [ ][ ][ ][ ][ ][ ]

Sub. Code No. [ ][ ][ ][ ]

Amount ` ....................................................................

D.D/Cheque/M.O. No : ......................... Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

**250**


**1-9-286/2/P,**
**రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,**
**హైదరాబాద్ - 500 044**
**ఫోన్ : 040 - 27071500**


Your e-mail ID : ................................................................


Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020




1/4 డెమీ :: పేజీలు : 126 :: వెల : రు.150/- + రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of 'VAHINI BOOKS' payable at 'HYDERABAD'




పూర్తిగా బాపుగారి దస్తూరీలో – రచయిత, వసుంధర, జంపాల చౌదరి గారల ముందుమాటలతో – 1/4 డెమీ సైజులో 42 పేజీలతో అతితక్కువ ధరకు లభ్యం!
'ఒకేఒక్క మిథునం' పుస్తకం కావలసినవారు కనీసపక్షం 10 కాపీలు కొనాలి – ఒకటి మీకూ, మిగిలిన తొమ్మిదీ మీ స్నేహితులకూ, బంధువులకూ బహూకరించడానికి!
**10 కాపీలూ ₹ 500/–లకే లభ్యం!** ఎమ్.ఓ/మల్టీసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా **₹ 500/–** పంపితే, ఖర్చులు భరించి రిజిష్టర్డు పోస్టులో పంపబడగలవు. **V.P.P. పద్ధతి లేదు!**
Cheque/DD to be drawn in favour of "VAHINI BOOKS" payable at "Hyderabad" and sent to : Vahini Books, 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044